వర్షాకాలంలో నీరు నిల్వలేకుండా చూడాలి

- పని ప్రదేశాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి
- వాటర్ బోర్డు ఎండీ సుదర్శన్‌రెడ్డి

హైదరాబాద్ సిటీ, జూన్ 10(ఆంధ్రజ్యోతి): వర్షాలు కురిసే సమయంలో డివిజన్ల వారీగా వాటర్ లాగింగ్, స్టాగ్నింగ్ పాయింట్లను గుర్తించి నీరు నిల్వ లేకుండా చూడాలని వాటర్ బోర్డు ఎండీ సుదర్శన్‌రెడ్డి అధికారులకు సూచించారు. ఖైరతాబాద్‌లోని జలమండలి ప్రధాన కార్యాలయంలో సోమవారం వర్షాకాల ప్రణాళికపై ఆయన అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎండీ సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ.. రోడ్లపై సివరేజ్ ఓవర్ ఫ్లో కాకుండా తగిన జాగ్రత్తలు చేపట్టాలని, పని ప్రదేశాల్లో హెచ్చరిక బోర్డులు, డీప్ మ్యాన్‌హోల్స్‌కు గ్రిల్స్ ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. కలుషిత నీటిపై వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యమివ్వడంతోపాటు ఇతర వినతులను కూడా సకాలంలో పరిష్కరించాలన్నారు. వర్షాకాలంలో కలుషిత నీరు సరఫరా అయ్యే అవకాశం ఉన్నందున అధికారులు తగిన మోతాదులో క్లోరిన్ శాతం ఉండేలా చూసుకోవాలని సూచించారు. వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చడానికి జలమండలి ఏర్పాటు చేసిన చలివేంద్రాల్ని కొనసాగించాలని స్పష్టం చేశారు. కాగా, డివిజన్ల వారీగా పెండింగ్‌లో బిల్లులను ఎప్పటికప్పుడు వసూలు చేయాలని, నిర్దేశించిన లక్ష్యాలకతీతంగా పనిచేయాలని సూచించారు. గృహ వినియోగ దారులతో పాటు వాణిజ్య కనెక్షన్లపై దృష్టి సారించాలన్నారు. సమీక్షలో ఆపరేషన్స్ డైరెక్టర్-1 అజ్మీరా కృష్ణ, ఆపరేషన్స్ డైరెక్టర్-2 స్వామి, సీజీఎంలు, జీఎంలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సంగీత, నృత్య కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ


మాట్లాడుతున్న ప్రిన్సిపల్ వరలక్ష్మి

చిలకలగూడ, జూన్ 10(ఆంధ్రజ్యోతి): తక్కువ ఖర్చుతో శాస్త్రీయ సంగీత, నృత్యాలలో శిక్షణ ఇవ్వటానికి అన్నిచర్యలూ చేపట్టినట్లు శ్రీభక్త రామదాసు ప్రభుత్వ సంగీత నృత్య కళాశాల, మారేడుపల్లి, ప్రిన్సిపాల్ కె.వరలక్ష్మి తెలిపారు. కళాశాలలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. గురువారం నుంచి తరగతులు ప్రారంభమవుతాయని, నూతన విద్యా సంవత్సరం(2024-25)లో ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు పేర్కొన్నారు. కర్ణాటక, హిందూస్తానీ గాత్రం, కూచిపూడి, పేరిణీ నాట్యం వీణ, వయోలిన్, మృదంగం, తబల వాద్యాలలో నిష్ణాతులైన ఉపాధ్యాయులతో శిక్షణ అందజేసి నాలుగు సంవత్సరాల సర్టిఫికెట్, (ఫీజురూ.1100), రెండు సంవత్సరాల డిప్లొమా (ఫీజు రూ.1500) ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. వయసు పరిమితి 10 సంవత్సరాలు పూర్తయిన వారు, గరిష్ఠ వయసు పరిమితి లేదని, ప్రవేశాలకి దరఖాస్తులు కళాశాల ఆవరణలో ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5గంటల వరకు పొందవచ్చన్నారు. వాద్య విద్యార్థులు ఎటువంటి వాద్య పరికరాలు వెంట తెచ్చుకోవలసిన అవసరం లేదని కళాశాలలోనే అందజేస్తారని మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 7గంటలలోపు ఉంటుందని, ఆయా గంటలను విద్యార్థులు ఎంపిక చేసుకోవచ్చునని తెలిపారు.

'విద్యుత్‌శాఖపై అసత్య ప్రచారాలు ఆపాలి'

హైదరాబాద్ సిటీ, జూన్ 10(ఆంధ్రజ్యోతి): విద్యుత్ సరఫరాపై సోషల్ మీడియాలో చేస్తున్న అసత్య ప్రచారాలను ఆపాలని, కొంతమంది విద్యుత్‌శాఖపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని గెజిటెడ్, నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ అండ్ రిటైర్డ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ జాయింట్ సెక్రటరీ కోటేశ్వరరావు అన్నారు. ఖైరతాబాద్ మింట్ కాంపౌండ్‌లో సోమవారం ఆయన మాట్లాడుతూ.. 30 ఏళ్లలో విద్యుత్‌శాఖను అడ్డుపెట్టుకొని ఈ స్థాయిలో రాజకీయాలు చేయడం ఇప్పుడే చూస్తున్నామని, గత పాలనలో పనిచేసిన సిబ్బంది, అధికారులు ఇప్పటికీ పనిచేస్తున్నారనే విషయం మర్చిపోవద్దన్నారు. విద్యుత్ లైన్లపై పనిచేయడం అత్యంత ప్రమాదకరమని, లక్షల కిలోమీటర్లున్న విద్యుత్ లైన్లపై చెట్ల కొమ్మలు పడినా, బ్యానర్లు, ఇతర పరికరాలు పడినా ఫీడర్లు ట్రిప్పవుతుంటాయన్నారు. విద్యుత్ లైన్లలో మరమ్మతులు చేపట్టినప్పుడు విద్యుత్‌సరఫరా నిలిపివేయాల్సి వస్తుందని, గతంతో పోల్చితే తక్కువసమయంలో క్షేత్రస్థాయిలో మరమ్మతులు పూర్తిచేస్తున్నట్టు తెలిపారు. గ్రేటర్‌లో గతేడాది వేసవితో పోల్చితే ఈ సంవత్సరం 30శాతం విద్యుత్ డిమాండ్ పెరిగినా విద్యుత్ సరఫరా అందించగలిగామన్నారు. ఏ ప్రభుత్వం ఉన్నా అధికారులు, ఇంజనీర్లు అదే స్థాయిలో పనిచేస్తారని, రాజకీయాల కోసం విద్యుత్ సరఫరాపై తప్పుడు విమర్శలు మానుకోవాలన్నారు.


తెలంగాణ రాష్ట్ర ఇండియన్ స్కౌట్స్, గైడ్స్ ఫెలోషిప్ నూతన కమిటీ సభ్యులు

రాష్ట్ర ఇండియన్ స్కౌట్స్, గైడ్స్ ఫెలోషిప్ కమిటీ ఎన్నిక

సికింద్రాబాద్, జూన్ 10(ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర ఇండియన్ స్కౌట్స్, గైడ్స్ ఫెలోషిప్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. సికింద్రాబాద్‌లోని అక్షర వాగ్దేవి ఇంటర్నేషనల్ స్కూల్‌లో ఎస్‌జీఏఫ్ డోనర్, జీవితకాల సభ్యుడు పి.ఎల్.శ్రీనివాస్ ఆధ్వర్యంలో కమిటీ చార్టర్‌ను ప్రవేశపెట్టి నూతన సభ్యులను ఎన్నుకున్నారు. రాష్ట్ర కమిటీ ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్‌గా మక్ మెక్కి, నేషనల్ కౌన్సిల్ సభ్యురాలిగా వాణి, రాష్ట్ర అధ్యక్షుడిగా మలయాద్రి, రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షురాలిగా అక్షరవాగ్దేవి ఇంటర్నేషనల్ స్కూల్ ప్రిన్సిపాల్ వనజ, రాష్ట్ర ఖజానా అధికారిగా బీఎస్.రావు, రాష్ట్ర కార్యదర్శిగా జూహి, జనరల్ సెక్రటరీగా సీమ రాణి, జాయింట్ సెక్రటరీగా థెరిస్సా, కౌన్సిల్ సభ్యురాలిగా కనకదుర్గ, రాష్ట్ర కోఆర్డినేటర్‌గా మొహమ్మద్ ఖాసిం, మల్కాజిగిరి నుంచి సభ్యుడిగా భాస్కర్‌రెడ్డి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుంచి మహిళల గిల్డ్ సభ్యురాలిగా డాక్టర్ నూరి మెహరున్నిసాలను ఎన్నుకున్నట్టు పీఎల్.శ్రీనివాస్ ప్రకటించారు.

పోలీస్ కానిస్టేబుళ్లకు వెంటనే శిక్షణ ఇవ్వాలి

- బీసీ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నీల వెంకటేష్

బర్కత్‌పుర, జూన్ 10(ఆంధ్రజ్యోతి): సెలెక్ట్ అయిన పోలీస్ కానిస్టేబుల్స్‌కు వెంటనే శిక్షణ ఇవ్వాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నీల వెంకటేష్ డిమాండ్ చేశారు. ఇందు కోసం రాష్ట్ర ప్రభుత్వం 80లక్షల బడ్జెట్‌ను కేటాయించాలని ఆయన కోరారు. సోమవారం డీజీపీ కార్యాలయంలో ట్రైనింగ్ ఐజీ అభిలాష్ బిస్త్‌ను కలిసి వినతిపత్రం అందజేసినట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 150మంది పోలీస్ కానిస్టేబుల్స్ సెలెక్ట్ కాగా వారిలో కేవలం 70 మందికి మాత్రమే శిక్షణ ఇచ్చారని తెలిపారు. ఏఆర్ 31 మంది, సివిల్ 34 మంది, జనరల్‌లో 15 మంది సెలెక్ట్ అయిన కానిస్టేబుల్స్ శిక్షణ పొందాల్సి ఉందని, శిక్షణ గ్రౌండ్ బడ్జెట్ లేదనే సాకుతో వారికి ఇంత వరకు శిక్షణ ఇవ్వలేదన్నారు. ప్రభుత్వం బడ్జెట్ కేటాయిస్తే శిక్షణ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని ట్రైనింగ్ ఐజీ తెలిపారని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని కానిస్టేబుల్స్‌కు శిక్షణ ఇప్పించాలని లేకపోతే అనర్హులుగా పరిగణించబడే ప్రమాదం ఉందన్నారు.

అత్యాచారానికి పాల్పడిన వ్యక్తిపై పోక్సో కేసు

మదీన, జూన్ 10(ఆంధ్రజ్యోతి): బాలికపై అత్యాచారానికి పాల్పడిన ఓ వ్యక్తిపై బండ్లగూడ పోలీసులు పోక్సో కేసు నమోదు చేశారు. ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం.. అల్ జుబేర్ కాలనీకి చెందిన ఇక్బాల్(40) ఫిబ్రవరిలో ఓ బాలికపై అత్యాచారం చేశాడు. ఈ విషయం ఎవరికైనా చెబితే చంపేస్తానని బెదిరించాడు. బాలిక తల్లిదండ్రులకు ఇటీవల విషయం చెప్పగా పోలీసులకు ఫిర్యాదు చేశారు. నిందితుడు ఇక్బాల్‌పై కేసు నమోదు చేశారు.

40 ఎకరాలున్నా సదుపాయాలే కల్పించరు!

- పంజాగుట్ట శ్మశానవాటికలో స్నానపు గదులు, మరుగు దొడ్లు, డ్రెస్సింగ్ రూంలు కరువు
- నీటి సౌకర్యం కల్పించని నిర్వాహకులు


అంత్యక్రియల అనంతరం వాటర్ ట్యాంక్ వద్ద కాళ్లు, చేతులు శుభ్రం చేసుకుంటున్న బంధువులు


శ్మశానవాటికలో రెండేళ్లుగా నిర్మాణంలోనే ఉన్న స్నానపు గదులు

ఖైరతాబాద్, జూన్ 10(ఆంధ్రజ్యోతి): దాదాపు 40 ఎకరాల స్థలంలో ఉన్న పంజాగుట్ట శ్మశానవాటికలో స్నానపు గదులు, మరుగుదొడ్లు ఇతర మౌలిక సదుపాయాలు లేక అంతిమ సంస్కారాలు చేసేందుకు వచ్చే వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కనీసం కాళ్లు, చేతులు కడుక్కోవడానికి కూడా వీలేదు. శ్మశానవాటికలో రెండు సంవత్సరాల క్రితం అభివృద్ధి పనులను ప్రారంభించి నా ఇప్పటికీ పూర్తి కాలేదు. పంజాగుట్ట శ్మశానవాటికలో ఒక్కోసారి 5 నుంచి 8 మంది వరకు అంత్యక్రియలు చేస్తారు. అంత్యక్రియలకు వచ్చేవారికి సదుపాయాలు లేక ఇబ్బంది పాడుతున్నారు. శ్మశానవాటికలో ఉన్న ఒక్కబోరు 3 నెలల క్రితం చెడిపోయింది. దాని స్థానంలో కొత్తది ఏర్పాటు చేస్తామని చెప్పినా ఇప్పటివరకు వేయలేదు. రోజూ జలమండలి ద్వారా నీటిని తెప్పిస్తున్నారు.

నిర్మాణం పూర్తయ్యేదెన్నడో?

స్నానాలు చేసుకునేందుకు గతంలో పురుషులు, స్త్రీలకు వేర్వేరు స్నానపు గదులు ఉండేవి. వాటిని అభివృద్ధి చేసేందుకు నిధులు మంజూరుకాగా పాతవాటిని కూల్చి రెండు సంవత్సరాలుగా పనులు చేస్తున్నా అవి ఇంకా పూర్తి కాలేదు. మహిళలు దుస్తులు మార్చుకునేందుకు గది కోసం, శ్మశానవాటిక కార్యాలయం కోసం కేటాయించిన నిధులు సరిపోకపోవడంతో మరికొన్ని నిధులు మంజూరుచేయాల్సి ఉన్నా అవి మంజూరు కాకపోవడంతో పనులు నత్తనడకన సాగుతున్నాయి.

తొలగించిన సమాధులపై నాన్చుడు ధోరణి

గతంలో 60 ఎకరాలుగా ఉన్న ఈ శ్మశానవాటిక కబ్జాలకు గురికాగా ప్రస్తుతం దాదాపు 40 ఎకరాల స్థలంలో ఉంది. 3సంవత్సరాల క్రితం రోడ్డు విస్తరణలో భాగంగా వేసిన స్టీలు బ్రిడ్జి నిర్మాణం కోసం రహదారి రెండు వైపులా ఉన్న దాదాపు 200వరకు సమాధులను లాక్ డౌన్ సమయంలో తొలగించి నిర్మాణం పూర్తి చేశారు. తమవారి సమాధుల తొలగింపుపై గంగపుత్రులు, ఇతరులు 3సంవత్సరాలు పోరాడుతున్నా ప్రభుత్వాలు వారికి ప్రత్యామ్నాయ స్థలం, పరిహారం ఇవ్వడంలేదు. కొత్తగా ఎదురుగా ఉన్న ఓ పేరున్న హోటల్ వారు తమ కస్టమర్లు వాహనాలను పార్కు చేసేందుకు శ్మశానవాటిక స్థలాన్ని వాడుతుండడంతో స్థానిక నాయకులపై ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇందులో కొత్తగా ఎలక్ట్రిక్ సౌకర్యాలతో నిర్మించిన మహా వైకుంఠధామం ప్రారంభమైనా దానిని వినియోగించడంలేదు. ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి ఎమర్జెన్సీ పనుల కింది మౌలిక సదుపాయాలతో పాటు పార్కింగ్ సౌకర్యం, ఆహ్లాదకర వాతావరణం కల్పించాని ప్రజలు కోరుతున్నారు.

అధికార యంత్రాంగం విఫలం



శ్మశానవాటికలో కనీస సదుపాయాలు కల్పించడంలో అధికార యంత్రాంగం విఫలమైంది. ప్రతి రోజూ 5 అంత్యక్రియలు జరిగే ఈ ప్రాంతంలో యుద్ధప్రాతిపదికన పనులు పూర్తిచేయాలి.

- జి.కృష్ణయాదవ్, మాజీ కార్పొరేటర్

ఆలస్యంగా పనులు



ఇక్కడ స్నానాల గదులు, మహిళలు బట్టలు మార్చుకునే గదుల నిర్మాణ పనులు ఆలస్యంగా జరుగుతున్నాయి. బోరు చెడిపోవడంతో ప్రతిరోజూ ట్యాంకర్లను తెప్పించాల్సివస్తోంది. మా కార్యాలయం కూడా తాత్కాలిక షెడ్డులో నడిపిస్తున్నాం. అన్ని వసతులతో పాటు మంచి వాతావరణాన్ని ఇక్కడ కల్పించాలి.

- లక్ష్మి, శ్మశానవాటిక నిర్వాహకురాలు

కోడ్ ముగియగానే పనులు

నిధులు సరిపోక మరిన్ని నిధులు కేటాయించాలని కోరాం. ఎన్నికల కోడ్ ముగియగానే ఆ నిధులు మంజూరయ్యేలా చేసి పనులను పూర్తి చేస్తాం. ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేలా ఇతర విభాగాలతో కలిసి చర్యలు తీసుకుంటాం.

- విజయ్‌కుమార్, ఈఈ, సర్కిల్ 18

సూచిక బోర్డును కప్పేసి.. కబ్జాకు స్కెచ్


ప్రభుత్వ సూచిక బోర్డును గుడ్డతో కప్పేసిన నిర్మాణ దారుడు

బంజారాహిల్స్, జూన్ 10(ఆంధ్రజ్యోతి): బంజారాహిల్స్ రోడ్డు నంబరు-5లో వార్డు నంబరు-11లో కోట్ల రూపాయలు విలువ చేసే ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసేందుకు ఓ నిర్మాణ దారుడు స్కెచ్ వేశాడు. పసిగట్టిన రెవెన్యూ అధికారులు కూల్చివేతలు చేపట్టి సూచిక బోర్డు ఏర్పాటు చేశారు. కానీ సదరు నిర్మాణ దారుడు బాహ్యప్రపంచానికి ఉండేందుకు సూచిక బోర్డును బయటకు కనిపించకుండా కప్పి బహుళ అంతస్థుల భవనాలు నిర్మించేందుకు సెల్లార్ పనులు మొదలు పెట్టాడు. స్థలం చుట్టూ రక్షణగా నీలి రంగు రేకులు ఏర్పాటు చేశాడు. ఇక్కడి వరకు అంతా బాగానే ఉంది.

నిర్మాణం జరుగుతున్న వెనుక బాగాన ప్రభుత్వానికి చెందిన 600 గజాల ఖాళీ స్థలం ఉంది. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న సమయంలో నిర్మాణ దారుడు తన రేకులు ప్రభుత్వ స్థలం వైపు విస్తరించాడు. చూసే వారికి ఆ స్థలం కూడా తన నిర్మాణంలోకే వస్తుందనేలా పనులు చేస్తున్నాడు. పది రోజుల క్రితం రెవెన్యూ సిబ్బంది తనిఖీలు చేపట్టగా ప్రభుత్వ స్థలం కనిపించలేదు. ఆరా తీయగా నిర్మాణ దారుడి కుట్ర వెలుగులోకి వచ్చింది. వెంటనే తహసీల్దార్ అనితారెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఆమె దగ్గరుండి ఎక్స్‌కవేటర్‌తో రేకులు తీయించారు. స్థలంలో ప్రభుత్వ సూచిక బోర్డు ఏర్పాటు చేసి నిర్మాణ దారుడికి హెచ్చరికలు జారీ చేసి వెళ్లిపోయారు. అయినా నిర్మాణ దారుడికి స్థలం మోజు తీరలేదు. విషయం బయటకు పొక్కకుండా ఉండేందుకు తాజాగా సూచిక బోర్డును వస్త్రంతో కప్పేసి పనులు చేపడుతున్నాడు. ఈ విషయంపై తహసీల్దార్ అనితారెడ్డిని 'ఆంధ్రజ్యోతి' సంప్రదించగా ప్రభుత్వ స్థలం ఆక్రమణ గురించి తెలిసి కూల్చివేతలు చేపట్టినట్టు చెప్పారు. సూచిక బోర్డును కప్పేసి నిబంధనలను ఉల్లంఘిస్తే నిర్మాణ దారుడిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కాగా వర్షాకాలంలో భారీ సెల్లార్‌కు జీహెచ్‌ఎంసీ ఎలా అనుమతులు ఇచ్చిందని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఈ సెల్లార్ తమకు ప్రమాదకరంగా మారే అవకాశాలు ఉన్నాయని స్థానికులు జీహెచ్‌ఎంసీ అధికారులకు ఫిర్యాదు చేశారు.

ప్రభుత్వ స్థలంలో అక్రమ తవ్వకాలు


ఆలయానికి పక్కనున్న ప్రభుత్వ స్థలంలో అక్రమ తవ్వకాల దృశ్యం

ఖైరతాబాద్, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): బస్తీలో స్థానికులు రాకపోకల సాగించే స్థలాన్ని ఆక్రమించి అక్రమ నిర్మాణం కోసం తవ్వకాలు చేపట్టారంటూ స్థానికులు అడ్డుకొని పోలీసులకు, జీహెచ్ఎంసీ, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. పంజాగుట్ట దుర్గానగర్ కాలనీలో సోమవారం జరిగిన గొడవతో పోలీసులు జోక్యం చేసుకొని తవ్వకాలు ఆపివేశారు. దుర్గానగర్‌కాలనీలోని మైసమ్మ ఆలయం పక్కన ఉన్న ప్రభుత్వ స్థలంలో స్థానిక కుటుంబాలు రాకపోకలు సాగించేవారు. ఆలయ నిర్వాహకులు ఈ రహదారి స్థలాన్ని ఆక్రమించుకొని నిర్మాణం జరిపేందుకు తవ్వకాలు జరిపారు. దీంతో స్థానికులు సోమవారం అభ్యంతరం వ్యక్తం చేయగా, ఆ స్థలం తమదని ఆలయ నిర్వాహకులు చెప్పడంతో స్థానికులు ఎదురుదాడికి దిగారు. ఈ విషయమై స్థానికులు పోలీసులకు, జీహెచ్ఎంసీ, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. అక్కడికి పోలీసులు వచ్చి పనులను నిలిపివేశారు. రెవెన్యూ అధికారుల ద్వారా ఆ స్థల యాజమాని వివరాలు తెలిసే వరకు ఎలాంటి పనులు చేపట్టరాదని పోలీసులు తెలిపారు.

హత్య కేసులో ముగ్గురికి జీవిత ఖైదు

మదీన, జూన్ 10(ఆంధ్రజ్యోతి): హత్య కేసులో ముగ్గురు నిందితులకు న్యాయస్థానం జీవిత ఖైదు విధించిందని బహదూర్‌పురా ఇన్‌స్పెక్టర్ ఆర్.రఘునాథ్ తెలిపారు. రమ్నాస్‌పురాకు చెందిన షేక్ ఖాలిద్(40), అదే ప్రాంతానికి చెందిన మహ్మద్ అన్వర్ అలియాస్ అన్ను(35), మహ్మద్ మునవ్వర్ అలీ అలియాస్ బబ్బు(30)కాలాపత్తర్ పోలీస్‌స్టేషన్‌లో రౌడీషీటర్లు. పాతకక్షల నేపథ్యంలో ముగ్గురూ 2017జనవరిలో అదే ప్రాంతానికి చెందిన మన్సూర్ అనే వ్యక్తిని దారుణంగా హత్య చేశారు. కేసు దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు సాక్ష్యాధారాలు సేకరించి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. కేసును విచారించిన నాంపల్లి మెట్రోపాలిటన్ సెషన్ జడ్జి బి. సురేష్ నిందితులు ముగ్గురికీ జీవిత ఖైదు, ఒక్కొక్కరికి రూ. 25,500 జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారని ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

ఎంఎంటీఎస్ రైలు నుంచి జారిపడి విద్యార్థి మృతి

బర్కత్‌పుర, జూన్ 10(ఆంధ్రజ్యోతి): స్నేహితులతో కలిసి ఎంఎంటీఎస్ రైలులో ఫుట్‌బోర్డు ప్రయాణం చేస్తూ ప్రమాదవశాత్తు డిగ్రీ విద్యార్థి జారిపడి మృతి చెందాడు. కాచిగూడ రైల్వే పీఎస్ సీఐ ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం.. బోయిగూడలో నివాసం ఉంటున్న జనసూర్య (20) డిగ్రీ పూర్తి చేశాడు. స్నేహితులతో కలిసి ఆదివారం రాత్రి ఫలక్‌నామాలో ఉన్న కాళీమాత అమ్మవారిని దర్శించుకొని తిరిగి సికింద్రాబాద్ వెళ్లడానికి ఎంఎంటీఎస్ రైలు ఎక్కాడు. యాకత్‌పుర రైల్వే స్టేషన్ సమీపంలో ఫుట్‌బోర్డు చేస్తుండగా రైలు నుంచి జారి కిందపడిపోయాడు. తీవ్ర గాయాలు కావడంతో ఉస్మానియా ఆస్పత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు.

చెస్ టోర్నమెంట్‌లో చిన్నారుల ప్రతిభ


సత్తాచాటిన చెస్ క్రీడాకారులను అభినందిస్తున్న కోచ్ చైతన్య

బంజారాహిల్స్, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): చిన్నారులు చిచ్చరపిడుగుల్లా చెస్ టోర్నమెంట్స్‌లో సత్తా చాటుతున్నారని, చాంపియన్స్‌గా నిలుస్తున్నారని ఏకాగ్ర చెస్ అకాడమీ సీఈఓ, కోచ్ సందీప్ నాయుడు, చీఫ్ కోచ్ చైతన్య తెలిపారు. సోమవారం జూబ్లీహిల్స్ గాయత్రిహిల్స్‌లోని ఏకాగ్ర చెస్ అకాడమీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో అకాడమీ చిన్నారులు సాధించిన విజయాలను వెల్లడించారు. నగరంలో తెలంగాణ చెస్ అకాడమీ నిర్వహించిన చెస్ టోర్నమెంట్లో అండర్-7 క్యాటగిరీలో అన్య రంగినేని మంచి విజయాలను పొంది చాంపియన్‌గా నిలిచి రెండో స్థానాన్ని సాధించిందన్నారు. వారాస్ ఆలిండియా స్కూల్ చిల్డ్రన్స్ టోర్నమెంట్లో అండర్-7 క్యాటగిరిలో అనయశర్మ చాంపియన్‌గా నిలిచిందన్నారు. వరల్డ్ చాంపియన్స్ సూపర్ ట్విన్స్ అయయ అగర్వాల్, అనయ్ అగర్వాల్ దేశంలోని పలు టోర్నమెంట్స్‌లో చాంపియన్స్‌గా నిలిచారని తెలిపారు. తక్కువ సమయం శిక్షణలోనే వీరు తమలోని సృజనాత్మక ప్రతిభను చాటి విజయాలు సాధించడం సంతోషంగా ఉందన్నారు. చెస్ అకాడమీలో చాలా మెళకువలు నేర్చారని, మరింత శిక్షణతో దేశానికి ఖ్యాతి తీసుకొచ్చేలా పోటీ పడతామని చెస్ క్రీడాకారులు తెలిపారు. కార్యక్రమంలో కోచ్ శీతల్ తదితరులు పాల్గొన్నారు.



ఖైరతాబాద్ చౌరస్తాలో నిరసన తెలుపుతున్న ఏఐడీఎస్ఓ విద్యార్థులు

నీట్ ఫలితాలపై న్యాయవిచారణ జరపాలి

ఖైరతాబాద్, జూన్ 10(ఆంధ్రజ్యోతి): నీట్ ప్రవేశపరీక్ష ఫలితాలపై న్యాయవిచారణ జరిపించి దోషులను శిక్షించాలని ఏఐడీఎస్ఓ విద్యార్థులు డిమాండ్ చేశారు. సోమవారం ఖైరతాబాద్ చౌరస్తాలో ఆలిండియా డెమోక్రాటిక్ స్టూడెంట్స్ ఫెడరేషన్ (ఏఐడీఎస్ఓ)తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులు ఖైరతాబాద్ చౌరస్తాలో ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా సంస్థ రాష్ట్ర కార్యదర్శి సత్యనారాయణ మాట్లాడుతూ.. ప్రవేశ పరీక్ష నిర్వహణకు ముందే పేపర్ లీక్ అయిందనే ఆరోపణలు ఉన్నాయని, వెంటనే న్యాయవిచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ప్రదర్శనలో ఏఐడీఎస్ఓ రాష్ట్ర అధ్యక్షులు జె.మల్లేష్, అఖిల భారత సెక్రటేరియట్ సభ్యులు ఆర్.గంగాధర్, ఏఐఎస్ఈసీ రాష్ట్ర ఇన్‌చార్జి పి.తేజ తదితరులు పాల్గొన్నారు.



- కేంద్ర మంత్రిగా నియమితులైన కిషన్ రెడ్డిని సోమవారం కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు ఎన్.గౌతమ్‌రావు, నాయకులు ఎల్. దీపక్‌రెడ్డి, అట్లూరి రామకృష్ణ, ప్రేమ్‌కుమార్, కె.గంగరాజు, టి.రవి

- ఎర్రగడ్డ, జూన్ 10(ఆంధ్రజ్యోతి)

ల్యాప్‌టాప్ మాయం

యూసుఫ్‌గూడ, జూన్ 10(ఆంధ్రజ్యోతి): భోజనం చేసి వచ్చేలోపు ల్యాప్‌టాప్ మాయమైంది. మధురానగర్ పోలీసులు తెలిపిన వివరాల మేరకు... విజయనగరానికి చెందిన ఈశ్వర్‌రావు(విద్యార్థి) నగరంలోని మధురానగర్‌లో ఓ హాస్టల్‌లో ఉంటూ చదువుకుంటున్నాడు. ఈ నెల 9వ తేదీ బయటకు వెళ్లి భోజనం చేసి వచ్చేలోగా తన రూమ్‌లో ఉన్న ల్యాప్‌టాప్ కనిపించలేదు. అన్నిచోట్లా వెతికినా ఫలితం లేకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఫెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా వసంత్‌కుమార్



అడ్డగుట్ట, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని కోర్టుల్లో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఫెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు వై.వసంత్‌కుమార్ అన్నారు. సోమవారం హైదరాబాద్‌లో సోమవారం నిర్వహించిన ఎన్నికల్లో వై.వసంత్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సికింద్రాబాద్ సివిల్ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఉంటూ కోర్టులో నెలకొన్న సమస్యలు అర్జీదారులు, న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి పెడతానన్నారు. ఈసందర్భంగా సికింద్రాబాద్ కోర్టు తోటి సీనియర్ న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు.

అభివృద్ధికి కృషి చేయాలి


హేమావతినగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా గెలుపొందిన బాలును అభినందిస్తున్న ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్

ఎర్రగడ్డ, జూన్ 10(ఆంధ్రజ్యోతి): బస్తీ, కాలనీలకు నూతనంగా ఎన్నికవుతున్న కమిటీల సభ్యులు అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అన్నారు. ఎర్రగడ్డ డివిజన్ హేమావతినగర్ సంక్షేమ సంఘానికి ఆదివారం జరిగిన ఎన్నికల్లో అధ్యక్షుడిగా గెలుపొందిన కె.బాలు ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌ను సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ఎర్రగడ్డ డివిజన్ అధ్యక్షులు డి.సంజీవ, నాయకులు ఆర్.యాదగిరి, నర్సింగరావు, దస్తగిరి, జంగయ్య, టింకు, చంద్రశేఖర్, నరసింహ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి


సమావేశంలో మాట్లాడుతున్న జయలక్ష్మి

ఎర్రగడ్డ, జూన్ 10(ఆంధ్రజ్యోతి): ఎర్రగడ్డ జనప్రియ మెట్రోపాలిస్ అపార్ట్‌మెంట్స్ ఏర్పడి దశాబ్ద కాలం పూర్తి కావడంతో అపార్ట్‌మెంట్ వాసులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని, ఈ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని జనప్రియ మెట్రోపాలిస్ అపార్ట్‌మెంట్స్ నూతన అధ్యక్షురాలిగా ఎన్నికైన వల్లభనేని జయలక్ష్మి అన్నారు. జనప్రియ అపార్ట్‌మెంట్స్ నూతన కమిటీ ఏర్పడిన అనంతరం సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. కమిటీలో కొందరు ముఖ్య సభ్యులను ప్రస్తుతం ప్రకటిస్తున్నామని, మిగతా పూర్తిస్థాయి కమిటీని త్వరలో ఏర్పాటు చేస్తామని ఆమె తెలిపారు. కార్యక్రమంలో నూతన కమిటీ ఉపాధ్యక్షులు సుమన్ అగర్వాల్, ప్రధాన కార్యదర్శి ప్రేమ్ మోహన్, సంయుక్త కార్యదర్శి హరిబాబు, కోశాధికారి జగదీష్, సంయుక్త కోశాధికారి నాగరాజు, మతిన్ తదితరులు పాల్గొన్నారు.

వాహనాల చోరీ.. ఓఎల్ఎక్స్‌లో విక్రయం

- నకిలీ ఆర్సీలు సృష్టించి.. రూ.10 వేల నుంచి 15వేలకే అమ్మకం
- 14 వాహనాలు, ల్యాప్‌టాప్, నకిలీ ఆర్సీకార్డుల స్వాధీనం
- ముగ్గురు నిందితుల అరెస్ట్


వాహనాలను స్వాధీనం చేసుకొని నిందితులను మీడియా ఎదుట ప్రవేశపెట్టిన డీసీపీ రోహిణి ప్రియదర్శిని

బోయినపల్లి, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): ద్విచక్ర వాహనాల దొంగతనాలకు పాల్పడుతూ వాటికి నకిలీ రిజిస్ట్రేషన్ నెంబర్లను అమర్చి ఓఎల్ఎక్స్‌లో విక్రయిస్తున్న ముగ్గురు నిందితులను బోయినపల్లి క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారని నార్త్‌జోన్ డీసీపీ రోహిణిప్రియదర్శిని తెలిపారు. ఈ మేరకు సోమవారం బోయినపల్లి పోలీస్‌స్టేషన్‌లో డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ సర్దార్‌నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో వివరాలను వెల్లడించారు. సూరారంకాలనీ కుత్బుల్లాపూర్ అమిత్‌బస్తీకి చెందిన రజాక్‌ఖాన్(38) బైక్ మెకానిక్. ఏలూరు కొండవోలె గ్రామానికి చెందిన యామాల యోహాను అలియాస్ యోహాను(29) బతుకుదెరువు కోసం నగరానికి వచ్చి మియాపూర్ హఫీజ్‌పేట్‌లో నివాసం ఉంటూ కార్ డ్రైవర్‌గా చేస్తున్నాడు. ఈ క్రమంలో రజాక్‌ఖాన్‌కు యోహానుతో పరిచయం ఏర్పడింది. వీరు అడ్డదారిలో డబ్బులు సంపాదించాలని 2023 నుంచి బోయినపల్లి తిరుమలగిరి, నాంపల్లి, జీడిమెట్ల, అల్వాల్‌తో పాటు హైదరాబాద్, సైబరాబాద్ కమిషనరేట్ పరిధుల్లో రోడ్లపైన నిలిపి ఉన్న ద్విచక్రవాహనాలను తెల్లవారిజామున చోరీచేస్తున్నారు. దొంగిలించిన వాహనాలను రెండు మూడు రోజులపాటు పోలీసులు గుర్తించని ప్రాంతాల్లో నిలిపి వెళ్లేవారు. తరువాత కృష్ణా జిల్లా గొల్లపాలెం మచిలీపట్నంలో ఇంటర్నెట్ జిరాక్స్ సెంటర్‌ను నడిపిస్తున్న గొరిపర్తి వెంకటప్పయ్య(28) ద్వారా నకిలీ ఆర్సీలను సృష్టించారు. దీంతో దొంగిలించిన ద్విచక్ర వాహనాలకు నకిలీ రిజిస్ట్రేషన్లు చేసి ఓఎల్ఎక్స్ యాప్ ద్వారా వాటిని రూ.10వేల నుంచి రూ.15 వేలకే విక్రయిస్తున్నారు. ఈ క్రమంలో ఓఎల్ఎక్స్‌లో వాహనాలను కొనుగోలు చేసినవారు ఆర్సీ అడగడంతో వారు పొంతనలేని సమాధానాలు చెబుతూ దాటవేస్తున్నారు. దీంతో అనుమానం వచ్చిన ఓ వ్యక్తి బోయినపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బోయినపల్లి క్రైమ్ పోలీసుల బృందానికి రజాక్ ఖాన్, యామాల యోహాను అలియాస్ యోహాను, గొరిపర్తి వెంకటప్పయ్య ముఠాగా ఏర్పడి నకిలీ ఆర్సీలను సృష్టించి వాహనాలు అమ్ముతున్నట్టు దర్యాప్తులో తేలింది. దీంతో నిందితులను అదుపులోకి తీసుకుని విచారించగా నేరం ఒప్పుకున్నారు. వీరి నుంచి 8 లక్షల విలువైన 14 ద్విచక్ర వాహనాలను, ఓ ల్యాప్ టాప్‌ను, నకిలీ ఆర్సీ కార్డులను స్వాధీనం చేసుకున్నామని డీసీపీ రోహిణి ప్రియదర్శిని తెలిపారు. దీంతో ప్రతిభ కనపరిచిన డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ సర్దార్ నాయక్, ఇన్‌స్పెక్టర్ లక్ష్మీనారాయణరెడ్డి, డీఎస్ఐ తుల్జారాం, ఎస్ఐ అనిల్, కానిస్టేబుళ్లు రమేష్, మురళి, శివశంకర్, మహేష్, శివకుమార్, శ్రీనివాసును డీసీఈ, అదనపు డీసీపీ పి.అశోక్, బేగంపేట్ ఏసీపీ పి.గోపాలకృష్ణమూర్తి అభినందించారు.



ఆంధ్రజ్యోతి | ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి | ఎం.డి. రఫీక్ : 99854 00084, జి.అంజయ్య: 9985921364

ప్రభుత్వ సంగీత, నృత్య కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ


ప్రిన్సిపాల్ వరలక్ష్మి

చిలకలగూడ, జూన్ 10 (ఆంధ్రజ్యోతి) : తక్కువ ఖర్చుతో శాస్త్రీయ సంగీత, నృత్యాలలో శిక్షణ ఇవ్వటానికి అన్నిచర్యలూ చేపట్టినట్లు శ్రీ భక్త రామదాసు ప్రభుత్వ సంగీత నృత్య కళాశాల, మారేడుపల్లి, ప్రిన్సిపాల్ కె.వరలక్ష్మి తెలిపారు. కళాశాలలో సోమవారం నిర్వహించిన విలేకరులు సమావేశంలో ఆమె మాట్లాడుతూ గురువారం నుంచి తరగతులు ప్రారంభమవుతాయని, నూతన విద్యా సంవత్సరం (2024-25)లో ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు పేర్కొన్నారు. కర్ణాటక, హిందూస్తానీ గాత్రం, కూచిపూడి, పేరిణీ నాట్యం, వీణ, వయోలిన్, మృదంగం, తబలా వాయిద్యాలలో నిష్ణాతులైన ఉపాధ్యాయులతో శిక్షణ అందజేసి నాలుగు సంవత్సరాల సర్టిఫికెట్, (ఫీజు రూ.1100), రెండు సంవత్సరాల డిప్లొమా (ఫీజు రూ.1500) ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. వయసు పరిమితి 10సంవత్సరాలు పూర్తయినవారు, గరిష్ఠ వయసు పరిమితి లేదని, ప్రవేశాలకి దరఖాస్తులు కళాశాల ఆవరణలో ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5గంటల వరకు పొందవచ్చన్నారు. వాయిద్య విద్యార్థులు ఎటువంటి వాయిద్య పరికరాలు వెంట తెచ్చుకోవలసిన అవసరం లేదని కళాశాలలోనే అందజేస్తారని మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 7గంటలలోపు ఉంటుందని, ఆయా గంటలను విద్యార్థులు ఎంపిక చేసుకోవచ్చునని తెలిపారు.

ఫెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా వసంత్ కుమార్


వసంత్ కుమార్

అడ్డగుట్ట, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని కోర్టుల్లో ఉన్న సమస్యల్ని పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తానని ఫెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు వై.వసంత్ కుమార్ తెలిపారు. సోమవారం హైదరాబాద్‌లో నిర్వహించిన ఎన్నికల్లో వై.వసంత్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సికింద్రాబాద్ సివిల్ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఉంటూ కోర్టులో నెలకొన్న సమస్యలతోపాటు అర్జీదారులు, న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి పెడతానన్నారు. ఈ సందర్భంగా సికింద్రాబాద్ కోర్టు తోటి సీనియర్ న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు.


డ్రైనేజీ పైప్‌లైన్ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ రచనశ్రీ, ముఠా జైసింహ

డ్రైనేజీ పైప్‌లైన్ పనుల పరిశీలన

కవాడిగూడ, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): కవాడిగూడ డివిజన్‌లోని పూల్‌బాగ్ కూచిపూడి వద్ద డ్రైనేజీ పైప్‌లైన్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కవాడిగూడ కార్పొరేటర్ రచనశ్రీ, బీఆర్ఎస్ యువజన విభాగం నాయకులు ముఠా జైసింహ అధికారులకు సూచించారు. పూల్‌బాగ్ కూచిపూడి ప్రాంతంలో ఉంటున్న ప్రజలు నిత్యం డ్రైనేజీలు నిండి ఇబ్బందులుపడుతున్నారని అన్నారు. సోమవారం కార్పొరేటర్ రచనశ్రీ, ముఠాజైసింహ, వాటర్‌వర్క్స్ అధికారులతో కలిసి డ్రైనేజీ పైప్‌లైన్ నిర్మాణ పనులను వారు పరిశీలించారు. డివిజన్‌లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజలు రాజకీయాలకతీతంగా సహకరించాలని వారు కోరారు. కార్యక్రమంలో వాటర్‌వర్క్స్ అధికారులు కార్తీక్‌రెడ్డి, శ్రీధర్‌తోపాటు బీజేపీ రాష్ట్ర నాయకులు వెంకటేష్, ఓబీసీ మోర్చా నగర అధ్యక్షుడు సలంద్రి శ్రీనివాస్ యాదవ్, డివిజన్ బీజేపీ అధ్యక్షుడు మహేందర్‌బాబు, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ గంగపుత్ర, బీఆర్ఎస్ నగరనాయకులు కల్పగోపి, కవాడిగూడ బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు శ్యామ్‌యాదవ్, ప్రధాన కార్యదర్శి సాయికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

అల్వాల్, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): అల్వాల్ లోతుకుంట ఐటీఐ కళాశాల గేట్ వద్ద సుమారు (60) సంవత్సరాల వయస్సుగల ఒక వ్యక్తి మృతదేహం కనిపించడంతో స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు అల్వాల్ పోలీసులు సోమవారం సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించారు. మృతుడి శరీరంపై కేవలం అండర్‌వేర్ మాత్రమే ఉంది. మృతుడికి సంబంధించిన వివరాలు తెలిస్తే అల్వాల్ పోలీసులకు సమాచారం ఇవ్వాలని పోలీసులు కోరారు. కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.


ప్రజావాణిలో అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి

ప్రజా సమస్యలను పరిష్కరించాలి

మౌలాలి, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): మల్కాజిగిరి నియోజకవర్గంలో ప్రజాసమస్యల పరిష్కారానికి అధికారుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితులు నెలకొన్నాయని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి ఆందోళన వ్యక్తంచేశారు. సోమవారం మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి సర్కిల్ పరిధిలోని ఆరు డివిజన్‌లలో నెలకొన్న సమస్యలపై 200 మంది కాలనీల ప్రజలతో కలిసి డీసీ రాజు, ఈఈ లక్ష్మణ్‌లకు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, మౌలాలి కార్పొరేటర్ గున్నాల సునీతాయాదవ్‌లతో కలిసి వినతులను సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మౌలాలి డివిజన్‌లోని తిరుమల్‌నగర్ నుంచి ఆర్టీసీ కాలనీ మీదుగా షఫీనగర్ వరకు ప్రధాన రహదారిని, హనుమాన్‌నగర్, విఘ్నేశ్వరనగర్, మారుతినగర్‌లలో అసంపూర్తిగా వదిలేసిన సీసీ రోడ్లను పూర్తి చేయాలన్నారు. రానున్నది వర్షాకాలం కావడంతో ముంపు నివారణలో భాగంగా నాలాలో పూడికతీత చేపట్టాలన్నారు. సర్కిల్ పరిధిలోని ఆరు డివిజన్‌లలో ప్రజాసమస్యలు ఎన్నో ఉన్నాయని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బద్దం పరుశురాంరెడ్డి, మాజీ కార్పొరేటర్ జగదీష్‌యాదవ్, బీఆర్ఎస్ నాయకులు, పలు కాలనీ సంఘాల ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

నిరుపయోగంగా పార్కులు

● పట్టించుకోని అధికారులు

కాలనీలో పార్కుల అభివృద్ధిని ఎవ్వరూ పట్టించుకోకపోవడంతో అవి నిరుపయోగంగా మారాయి. చుట్టుపక్కల ఉన్న ప్లాట్ల యజమానులు ఇరువైపులా ఇళ్లను నిర్మించుకోవడంతో పార్కు స్థలాలు అన్యాక్రాంతమయ్యా యి. దీంతో కాలనీవాసులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.


ప్రహరీ గోడ కూలి పిచ్చి మొక్కలతో దర్శనమిస్తూ అధ్వాన్నంగా మారిన పార్క్


పార్క్ స్థలానికి ప్రహరీ గోడే దిక్కు

మారేడుపల్లి, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): కంటోన్మెంట్ బోర్డు నాలుగో వార్డు పరిధిలో దాదాపు 40సంవత్సరాల క్రితం మారేడుపల్లి సిండికేట్ బ్యాంక్ కాలనీ ఏర్పడింది. లే అవుట్‌లో 40 శాతం పర్సెంట్‌లో భాగంగా కాలనీవాసుల అవసరాలు, ఇతర సౌకర్యాల కోసం మూడు పార్క్‌ల కోసం స్థలాలను కేటాయించారు. పార్కుల అభివృద్ధిని ఎవ్వరూ పట్టించుకోకపోవడంతో చుట్టుపక్కల ఉన్న ప్లాట్ల యజమానులు ఇరువైపులా ఇళ్లను నిర్మించుకోవడంతో పార్కు స్థలాలు అన్యాక్రాంతమయ్యాయి. పిల్లల కోసం రెండు చిల్డ్రన్ పార్కులను ఏర్పాటు చేశారు. ఒక పార్క్‌లో ఆట స్థలాలు ఏర్పాటు చేసినప్పటికీ వాటిని అంతగా వినియోగించుకోకపోవడంతో తుప్పు పట్టి ఎందుకూ పనికిరాకుండా పోయింది. దీంతో పార్క్ ప్రహరీ గోడను నిర్మించి అలాగే వదిలేశారు. మరో పార్కులో ప్రహరీ గోడను నిర్మించి అలాగే వదిలేశారు. మరో ఆటస్థలం క్రీడా శిక్షణా తరగతులు నిర్వహించుకోవడానికి వదిలేశారు. పార్కుల నిర్వహణ లేకపోవడంతో ఎందుకూ పనికిరాకుండా ఉన్నాయి. ఇలా మూడు పార్కులు ఉన్నప్పటికీ కాలనీవాసులకు ఎలాంటి ఉపయోగకరంగా లేకపోవడంతో కాలనీవాసులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. నిరుపయోగంగా మారిన చిల్డ్రన్స్ పార్క్‌లో ఆట పరికరాలతోపాటు ప్రహరీగోడని నిర్మించి అందులో మొక్కలు నాటి పచ్చదనం ఏర్పాటు చేయాలని మారేడుపల్లి సిండికేట్ బ్యాంక్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు డిమాండ్ చేస్తున్నారు.

వాహనాల చోరీ.. ఓఎల్‌ఎక్స్‌లో విక్రయం

● నకిలీ ఆర్సీలు సృష్టించి.. రూ.10 వేల నుంచి 15వేలకే అమ్మకం
● 14 వాహనాలు, ల్యాప్‌టాప్, నకిలీ ఆర్‌సీ కార్డుల స్వాధీనం
● ముగ్గురు నిందితుల అరెస్ట్


నిందితుల నుంచి స్వాధీనం చేసుకున్న వాహనాలను, నిందితులను మీడియా ముందు ప్రవేశపెట్టిన డీసీపీ రోహిణి ప్రియదర్శిని

బోయినపల్లి, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): ద్విచక్ర వాహనాల దొంగతనాలకు పాల్పడుతూ వాటికి నకిలీ రిజిస్ట్రేషన్ నెంబర్లను అమర్చి ఓఎల్‌ఎక్స్‌లో విక్రయిస్తున్న ముగ్గురు నిందితులను బోయినపల్లి క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించారని నార్త్‌జోన్ డీసీపీ రోహిణిప్రియదర్శిని తెలిపారు. ఈ మేరకు సోమవారం బోయినపల్లి పోలీస్‌స్టేషన్‌లో డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ సర్దార్‌నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో వివరాలను వెల్లడించారు. సూరారంకాలనీ, కుత్బుల్లాపూర్ అమిత్‌బస్తీకి చెందిన రజాక్‌ఖాన్(38) బైక్ మెకానిక్. ఏలూరు కొండవోలె గ్రామానికి చెందిన యామాల యోహాను అలియాస్ యోహాను(29) బతుకుదెరువు కోసం నగరానికి వచ్చి మియాపూర్ హఫీజ్‌పేట్‌లో నివాసం ఉంటూ కార్ డ్రైవర్‌గా చేస్తున్నాడు.

ఈ క్రమంలో రజాక్‌ఖాన్‌కు యోహానుతో పరిచయం ఏర్పడింది. ఈ క్రమంలో ఇద్దరూ కొంతకాలంగా ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. దీంతో అడ్డదారిలో డబ్బులు సంపాదించాలని ప్రణాళికలు రూపొందించుకున్నారు. ఈ క్రమంలో 2023 నుంచి బోయినపల్లి తిరుమలగిరి, నాంపల్లి, జీడిమెట్ల, అల్వాల్‌తో పాటు హైదరాబాద్, సైబరాబాద్ కమిషనరేట్ పరిధుల్లో తెల్లవారిజామున 3 గంటల ప్రాంతంలో రోడ్లపైన నిలిపి ఉన్న ద్విచక్ర వాహనాలను చోరీచేస్తున్నారు. దొంగిలించిన వాహనాలను రెండు మూడు రోజులపాటు పోలీసులు గుర్తించని ప్రాంతాల్లో నిలిపి వెళ్లేవారు.

ఆ తరువాత కృష్ణాజిల్లా గొల్లపాలెం మచిలీపట్నంలో ఇంటర్నెట్ జిరాక్స్ సెంటర్‌ను నడిపిస్తున్న గొరిపర్తి వెంకటప్పయ్య(28) ద్వారా నకిలీ ఆర్‌సీలను సృష్టించారు. దీంతో దొంగిలించిన ద్విచక్ర వాహనాలకు నకిలీ రిజిస్ట్రేషన్లు చేసి ఓఎల్‌ఎక్స్ యాప్ ద్వారా వాటిని రూ.10వేల నుంచి రూ.15వేలకే విక్రయిస్తున్నారు. ఈ క్రమం లో ఓఎల్‌ఎక్స్‌లో వాహనాలను కొనుగోలు చేసినవారు ఆర్‌సీ అడగడంతో వారు పొంతన లేని సమాధానాలు చెప్తూ దాటవేస్తున్నారు. దీంతో అనుమానం వచ్చిన ఓ వ్యక్తి బోయినపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

బోయినపల్లి క్రైమ్ పోలీసుల బృందానికి రజాక్ ఖాన్, యామాల యోహాను అలియాస్ యోహాను, గొరిపర్తి వెంకటప్పయ్య ముఠాగా ఏర్పడి నకిలీ ఆర్సీలను సృష్టించి వాహనాలు అమ్ముతున్నట్లు దర్యాప్తులో తేలింది. దీంతో నిందితులను అదుపులోకి తీసుకుని విచారించగా దొంగతనాలకు పాల్పడుతూ ఓఎల్‌ఎక్స్‌లో విక్రయిస్తున్నట్లు ఒప్పుకున్నారు. వీరి నుంచి 8 లక్షల విలువైన 14 ద్విచక్ర వాహనాలు, ఓ ల్యాప్‌టాప్‌ను, నకిలీ ఆర్‌సీ కార్డులను స్వాధీనం చేసుకున్నామని, అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామని డీసీపీ రోహిణి ప్రియదర్శిని తెలిపారు. దీంతో ప్రతిభ కనపరిచిన డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ సర్దార్ నాయక్, ఇన్‌స్పెక్టర్ లక్ష్మీనారాయణరెడ్డి, డీఎస్ఐ తుల్జారాం, ఎస్ఐ అనిల్, కానిస్టేబుళ్లు రమేష్, మురళి, శివశంకర్, మహేష్, శివకుమార్, శ్రీనివాసును డీసీపీ, అదనపు డీసీపీ పి.అశోక్, బేగంపేట్ ఏసీపీ పి.గోపాలకృష్ణమూర్తి అభినందించారు.

ల్యాప్‌టాప్‌ను అప్పగించిన ఆర్పీఎఫ్ కానిస్టేబుల్


ల్యాప్‌టాప్‌ను అప్పగిస్తున్న ఆర్పీఎఫ్ కానిస్టేబుల్

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): రైలులో మరిచిపోయిన ల్యాప్‌టాప్‌ను లింగంపల్లి ఆర్పీఎఫ్ కానిస్టేబుల్ బాధితుడికి అప్పగించారు. లింగంపల్లి రైల్వే స్టేషన్ ఆర్పీఎఫ్ సీఐ మనోజ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం... భీమవరం నుంచి లింగంపల్లి రైల్వే స్టేషన్‌కు రైలులో వచ్చిన హైదరాబాద్‌కు చెందిన వెంకట్‌రావు అనే ప్రయాణికుడు తన ల్యాప్‌టాప్ రైలులో మరిచిపోయి ఇంటికి వెళ్లిపోయాడు. తీరా ఆ సమయంలో రైలులో టికెట్లను తనిఖీ చేస్తున్న టీటీఈ రవికుమార్‌కు ల్యాప్‌టాప్ కంటపడింది. వెంటనే ఆ ల్యాప్‌టాప్‌ను లింగంపల్లి ఆర్పీఎఫ్ కానిస్టేబుల్ రాజశేఖర్‌కు అప్పగించడంతో రైలులో ప్రయాణించిన వెంకట్‌రావు అడ్రస్ తెలుసుకుని ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చాడు. వెంటనే ప్రయాణికుడు లింగంపల్లి రైల్వే స్టేషన్ ఆర్పీఎఫ్ కార్యాలయానికి వచ్చి తన ల్యాప్‌టాప్ కోసం వెళ్లగా ఐడీ వివరాలు తీసుకున్న ఆర్పీఎఫ్ పోలీసులు అతనికి ల్యాప్‌టాప్‌ను అందజేశారు.


తాండూర్ రైల్వే స్టేషన్‌లో పట్టుబడ్డ గంజాయిని చూపిస్తున్న వికారాబాద్ ఆర్పీఎఫ్ పోలీసులు

తాండూర్ రైల్వే స్టేషన్‌లో 56 కిలోల గంజాయి పట్టివేత

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, జూన్ 10 (ఆంధ్రజ్యోతి) : తాండూర్ రైల్వే స్టేషన్‌లో ఓ ప్రయాణికుడి నుంచి 56 కిలోల గంజాయిని వికారాబాద్ ఆర్పీఎఫ్ పోలీసులు పట్టుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. తాండూర్ రైల్వే స్టేషన్‌లో జనరల్ చెకింగ్‌లో భాగంగా సికింద్రాబాద్ డివిజన్ వికారాబాద్, తాండూర్ ఆర్పీఎఫ్ శక్తి టీం మహిళా కానిస్టేబుళ్లు విజయ, లావణ్య, సుధలు ఆదివారం రాత్రి తాండూర్ రైల్వే స్టేషన్‌కు చేరుకున్న కోణార్క్ ఎక్స్‌ప్రెస్ రైలులో తనిఖీలు చేస్తుండగా ఒడిస్సాకు చెందిన సంజిత్‌కుమార్ భూయాన్(24) ప్రయాణికుడిపై అనుమానం రావడంతో ఇతని వద్ద ఐదు లగేజీ బ్యాగులు ఉండగా, అందులో గంజాయి ఉన్నట్లు తెలుసుకుని తనిఖీలు చేయగా, రూ.14లక్షల విలువ చేసే 56 కిలోల గంజాయి సరుకును స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని అదుపులోకి తీసుకుని మరిన్ని వివరాలు రాబట్టేందుకు ప్రయత్నిస్తున్నారు.


సీతారాంపురంలో పేరుకుపోయిన చెత్త చెదారం

సీతారాంపురంలో పేరుకుపోయిన చెత్త

● వెదజల్లుతున్న దుర్గంధం

బోయినపల్లి, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని 6వ వార్డులో గల సీతారాంపురం కాలనీలో నాలా వద్ద చెత్త పేరుకుపోయింది. దీంతో దుర్గంధం వెదజల్లుతుంది. ఫలితంగా దోమలు, ఈగలతో స్థానిక ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. పదుల సంఖ్యలో స్థానికులు వైరల్ ఫీవర్ బారిన పడడంతోపాటు బయటకు రాలేని దుస్థితి నెలకొంది. అప్పుడప్పుడు కురుస్తున్న వర్షానికి చెత్త చెదారం కుళ్ళిపోయి కంపుకొడుతున్నదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కంటోన్మెంట్ బోర్డు అధికారులు స్పందించి చెత్తను తొలగించాలని, అదేవిధంగా వేరే ప్రాంతాల ప్రజలు ఈ ప్రాంతంలో చెత్త వేయకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఉజ్జయినీ మహాకాళి హుండీ ఆదాయం లెక్కింపు

రాంగోపాల్‌పేట్, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ ఉజ్జయినీ మహాకాళి దేవాలయం హుండీ లెక్కింపు సోమవారం జరిగింది. రెండు నెలల 15రోజులకు గాను ఇరవై రెండు లక్షల తొంభై ఆరు వేల, ఆరు వందల ఇరవై ఎనిమిది (22,96,628/-) హుండీ ఆదాయం వచ్చింది. ఈ హుండీ లెక్కింపు దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ శ్రీదేవి, సహాయ కమిషనర్, ఆలయ కార్యనిర్వాహణాధికారి గుత్తా మనోహర్‌రెడ్డి పర్యవేక్షణలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు సురిటీ కామేశ్వర్, సురిటీ రామేశ్వర్, మాజీ ధర్మకర్తలు, భక్తులు, సీసీ కెమెరాలు, పోలీసుల నిఘాలో నిర్వహించారు.


బంగారు పతకాన్ని సాధించిన రమేష్ బాబును శాలువాతో సన్మానిస్తున్న తెలంగాణ సైక్లింగ్ అసోసియేషన్, శాలిబండ సైక్లింగ్ క్లబ్ సభ్యులు

రమేష్ బాబుకు ఘన సన్మానం

తార్నాక, జూన్ 10 (ఆంధ్రజ్యోతి) : పాన్ ఇండియా నిర్వహించిన క్రీడా పోటీలలో 65 సంవత్సరాల కేటగిరిలో బంగారు పతకాన్ని సాధించిన 70ఏళ్ల రమేష్ బాబును తెలంగాణ సైక్లింగ్ అసోసియేషన్, శాలిబండ సైక్లింగ్ క్లబ్ సభ్యులు సోమవారం ఓయూలోని సైక్లింగ్ స్టేడియంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రమేష్‌బాబు మాట్లాడుతూ 14రాష్ట్రాల నుంచి సుమారు 400మంది పాల్గొన్న పరుగు పందెంలో తాను మొదటి స్థానంలో నిలిచి బంగారు పతకం సాధించడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో శాలిబండ సైక్లింగ్ క్లబ్ అధ్యక్షుడు భూపేందర్ సింగ్, వైస్ ప్రెసిడెంట్ సక్సేనా, కోశాధికారి అనురాగ్ రాజ్, దత్తాత్రేయ, కోచ్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వర్షాకాలంలో నీరు నిల్వలేకుండా చూడాలి

● పని ప్రదేశాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి
● వాటర్ బోర్డు ఎండీ సుదర్శన్‌రెడ్డి

హైదరాబాద్ సిటీ, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): వర్షాలు కురిసే సమయంలో డివిజన్ల వారీగా వాటర్ లాగింగ్, స్టాగ్నింగ్ పాయింట్లను గుర్తించి నీరు నిల్వ లేకుండా చూడాలని వాటర్ బోర్డు ఎండీ సుదర్శన్ రెడ్డి అధికారులకు సూచించారు. ఖైరతాబాద్‌లోని జలమండలి ప్రధాన కార్యాలయంలో సోమవారం వర్షాకాల ప్రణాళికపై ఆయన అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎండీ సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ... రోడ్లపై సివరేజ్ ఓవర్ ఫ్లో కాకుండా తగిన జాగ్రత్తలు చేపట్టాలని, పని ప్రదేశాల్లో హెచ్చరిక బోర్డులు, డీప్ మ్యాన్‌హోల్స్‌కు గ్రిల్స్ ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.

కలుషిత నీటిపై వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యమివ్వడంతోపాటు ఇతర వినతులను కూడా సకాలంలో పరిష్కరించాలన్నారు. వర్షాకాలంలో కలుషిత నీరు సరఫరా అయ్యే అవకాశం ఉన్నందున అధికారులు తగిన మోతాదులో క్లోరిన్ శాతం ఉండేలా చూసుకోవాలని సూచించారు. వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చడానికి జలమండలి ఏర్పాటు చేసిన చలివేంద్రాల్ని కొనసాగించాలని స్పష్టం చేశారు. కాగా, డివిజన్ల వారీగా పెండింగ్‌లో బిల్లులను ఎప్పటికప్పుడు వసూలు చేయాలని, నిర్దేశించిన లక్ష్యాలకతీతంగా పనిచేయాలని సూచించారు. గృహ వినియోగదారులతో పాటు వాణిజ్య కనెక్షన్లపై దృష్టి సారించాలన్నారు. సమీక్షలో ఆపరేషన్స్ డైరెక్టర్-1 అజ్మీరా కృష్ణ, ఆపరేషన్స్ డైరెక్టర్-2 స్వామి, సీజీఎంలు, జీఎంలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.


ఢిల్లీలో కేంద్ర మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన ఎంపీ బండిసంజయ్‌ను కలిసి పుష్పగుచ్ఛాలందజేసి శుభాకాంక్షలు తెలుపుతున్న బీజేపీ మహంకాళి సికింద్రాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి - బౌద్ధనగర్, ఆంధ్రజ్యోతి


డయాలసిస్ సేవలను ఎమ్మెల్యే శ్రీగణేష్‌కు వివరిస్తున్న అధ్యక్షుడు బల్దేవ్‌సింగ్ బగ్గా

సామాజిక సేవలు ఆదర్శనీయం

● ఎమ్మెల్యే శ్రీగణేష్

రెజిమెంటల్‌బజార్, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): గురుద్వారా సాహెబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సామాజిక సేవలు ఆదర్శనీయమని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ అన్నారు. సోమవారం సికింద్రాబాద్ గురుద్వారలో గురు అర్జున్‌దేవ్ మహారాజ్ బలిదాన దినోత్సవం సందర్భంగా సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... కరుణ, ప్రేమ, అంకితభావానికి అర్జున్ దేవ్ మహారాజ్ భవిష్యత్ తరాలకు మార్గదర్శకం అని అన్నారు. గురుద్వార ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్లినిక్, డయాలిసిస్ సెంటర్‌ను సందర్శించి చికిత్స పొందుతున్నవారితో మాట్లాడారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గురుద్వార ప్రబంధక్ కమిటీ అధ్యక్షులు బల్దేవ్‌సింగ్ బగ్గా, సెక్రటరీ హర్‌ప్రీత్‌సింగ్ గులాటి, జగ్‌మోహన్‌సింగ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బాబురావు తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ రాష్ట్ర ఇండియన్ స్కౌట్స్, గైడ్స్ ఫెలోషిప్ నూతన కమిటీ సభ్యులు

రాష్ట్ర ఇండియన్ స్కౌట్స్, గైడ్స్ ఫెలోషిప్ నూతన కమిటీ ఎన్నిక

సికింద్రాబాద్, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర ఇండియన్ స్కౌట్స్, గైడ్స్ ఫెలోషిప్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. సికింద్రాబాద్‌లోని అక్షర వాగ్దేవి ఇంటర్నేషనల్ స్కూల్‌లో ఆదివారం ఎస్‌జీఎఫ్ డోనర్, జీవిత కాల సభ్యుడు పి.ఎల్.శ్రీనివాస్ ఆధ్వర్యంలో కమిటీ చార్టర్‌ను ప్రవేశపెట్టి నూతన సభ్యులను ఎన్నుకున్నారు. రాష్ట్ర కమిటీ ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్‌గా మక్ మెక్కి, నేషనల్ కౌన్సిల్ సభ్యురాలిగా వాణి, రాష్ట్ర అధ్యక్షుడిగా మలయాద్రి, రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షురాలిగా అక్షరవాగ్దేవి ఇంటర్నేషనల్ స్కూల్ ప్రిన్సిపాల్ వనజ, రాష్ట్ర ఖజానా అధికారిగా బీ.ఎన్.రావు, రాష్ట్ర కార్యదర్శిగా జూహి, జనరల్ సెక్రటరీగా సీమ రాణి, జాయింట్ సెక్రటరీగా థెరిస్సా, కౌన్సిల్ సభ్యురాలిగా కనకదుర్గ, రాష్ట్ర కోఆర్డినేటర్‌గా మొహమ్మద్ ఖాసిం, మల్కాజిగిరి నుంచి సభ్యుడిగా భాస్కర్ రెడ్డి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుంచి మహిళల గిల్డ్ సభ్యురాలిగా డాక్టర్ నూరి మెహరున్నిసాలను ఎన్నుకున్నట్టు పీ.ఎల్.శ్రీనివాస్ ప్రకటించారు.


లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే తీగుల్ల పద్మారావుగౌడ్, కార్పొరేటర్లు

నిరుపేదలకు సంక్షేమ పథకాలు లభించేలా కృషి

● ఎమ్మెల్యే పద్మారావుగౌడ్

బౌద్ధనగర్, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ నియోజకవర్గంలోని నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని మాజీ డిప్యూటీ స్పీకర్, స్థానిక శాసనసభ్యుడు తీగుల్ల పద్మారావుగౌడ్ అన్నారు. సోమవారం సీతాఫల్‌మండి ఎమ్మెల్యే కార్యాలయంలో లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను కార్పొరేటర్లు సామలహేమ, సునీత, ప్రసన్నలక్ష్మితో కలిసి ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతపదేళ్లుగా ప్రతి ఇంటికీ వివిధ సంక్షేమ పథకాలను అందించగలిగామన్నారు. దీంతో అన్నివర్గాల వారికి ప్రయోజనం చేకూరిందన్నారు. ఓట్లు, ఎన్నికలు, రాజకీయాలతో సంబంధం లేకుండా అన్నివేళల్లో ప్రజలతో సంబంధాలు కలిగి ఉన్నామని తెలిపారు. ప్రభుత్వ పథకాల కోసం ఎవ్వరికీ లంచం చెల్లించరాదని స్పష్టం చేశారు. 82మంది లబ్ధిదారులకు ఈ చెక్కులను అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పద్మసుందరి, మాజీ కార్పొరేటర్ కందినారాయణ, నాయకులు సుందర్, బొగ్గుల కృష్ణ, బెజ్జంకి రాజేష్, అశ్విన్, రాజేష్, గౌస్ తదితరులు పాల్గొన్నారు.


వాసవి క్లబ్ కేసీజీఎఫ్ సికింద్రాబాద్ సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సేవా కార్యక్రమంలో ఏసీపీ రమేష్, ప్రతినిధులు

వాసవి క్లబ్ కేసీజీఎఫ్ సికింద్రాబాద్ సీనియర్ సిటిజన్స్ సేవలు అమోఘం

● ఏసీపీ రమేష్

మారేడుపల్లి, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): మానవసేవయే మాధవ సేవ అంటూ వాసవి క్లబ్ కేసీజీఎఫ్ సీనియర్ సిటిజన్స్ అధ్వర్యంలో చేపడుతున్న సేవా కార్యక్రమాలు అందరికీ ఆదర్శనీయంగా ఉంటున్నాయని ఏసీపీ రమేష్ ప్రశంసించారు. వాసవి క్లబ్ కేసీజీఎఫ్ సీనియర్ సిటిజన్స్ అధ్వర్యంలో వేసవిని దృష్టిలో పెట్టుకొని పాదచారుల దాహార్తిని తీర్చేందుకు వాసవీనగర్ కార్ఖానా ప్రధాన మార్గంలో ఉచితంగా అందజేయడానికి మే 1న చలివేంద్రాన్ని ప్రారంభించారు. 41వ మండల రోజుల ముగింపు కార్యక్రమానికి సోమవారం ఏసీపీ రమేష్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాలాలకు అనుగుణంగా ప్రజల అవసరాలను గుర్తించి సేవా కార్యక్రమాలు చేపట్టడంలో వాసవి క్లబ్ కేసీజీఎఫ్ ఎంతో దూరాలోచనతో కార్యక్రమాలు చేపట్టడం అమోఘమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ ప్రోగ్రామ్స్ ప్రతినిధి రాయికంటి రాజేశ్వర్, డిస్ట్రిక్ట్ ఇన్‌చార్జ్ కేసీజీఎఫ్ మంచికంటి ప్రకాష్, రీజియన్ ఇన్‌చార్జ్ అరుగుల ప్రకాష్, ప్రెసిడెంట్ గౌరీ శంకర్, కార్యదర్శి అమర్నాథ్, ప్రతినిధులు, సభ్యులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి | ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి | ఎం.డి. రఫీక్ : 99854 00084, జి.అంజయ్య: 9985921364